
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక



ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 123 | బుధవారం 26 ఆగస్టు 2026 | పేజీలు : 4 | వెల : 3/-


## ఆగమోక్తంగా శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామివారి

# ఆలయ జీర్ణోద్ధారణ

**అష్టబంధన మహాసంప్రోక్షణ**

**శాస్త్రోక్తంగా మహా పూర్ణాహుతి, మహాసంప్రోక్షణ**

**మహాసంప్రోక్షణ అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం ప్రారంభం**

**అంకుశం న్యూస్ కడప ఆగస్టు 26**

దేవుని కడప శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జీర్ణోద్ధారణ అష్టబంధన మహాసంప్రోక్షణ కార్యక్రమాలు బుధవారం ఆగమశాస్త్రోక్తంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర పాల్గొన్నారు. జీర్ణోద్ధారణ కార్యక్రమాల్లో భాగంగా ఉదయం 7 గంటలకు చతుస్థానార్చన, మూర్తి హోమం, ప్రాయశ్చిత్త హోమం నిర్వహించారు. అనంతరం ఉదయం 9.45 నుంచి 11.30 గంటల వరకు శ్రవణా నక్షత్రం, తులా లగ్నంలో మహా పూర్ణాహుతి, మహాసంప్రోక్షణ, కళాకర్షణ కార్యక్రమాలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ జరిగిన మహాసంప్రోక్షణ కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మికానందంలో ముంచెత్తింది. - మిగతా 2లో



## రాష్ట్రవ్యాప్తంగా జలధార పనులు

# జలాధార పనులను పరిశీలించిన మంత్రి సవిత

**అంకుశం న్యూస్ గోరంట్ల: ఆగస్టు 26**





పెనుకొండ నియోజకవర్గంలో సాగు, తాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు నీటి వనరులను సద్వినియోగం చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలాధార కార్యక్రమం పనులను వేగవంతంగా పూర్తి చేస్తున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి శ్రీమతి సవిత తెలిపారు.గోరంట్ల మండలం గౌనివారిపల్లి పంచాయతీలో జరుగుతున్న జలాధార పనులను బుధవారం మంత్రి సవిత పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా జలాధార పనులు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయని, పెనుకొండ నియోజకవర్గంలో సుమారు రూ.3 కోట్ల వ్యయంతో 43 పనులు చేపట్టామని తెలిపారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడం, చెరువులు, నీటి వనరులను అభివృద్ధి చేయడం ద్వారా రైతులకు, ప్రజలకు ప్రయోజనం కల్పించడమే జలాధార కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు.ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. జలాధార పనుల వల్ల భూగర్భ జలమట్టాలు పెరిగి సాగునీటి లభ్యత మెరుగుపడటంతో పాటు రైతులకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సవిత సూచించారు. జలాధార పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## కేసీఆర్ పాలన ప్రజా సంక్షేమంగా సాగితే..


# రేవంత్ పాలన భూముల వ్యాపారంగా సాగుతోంది



- కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాల వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందన్న హరీశ్
- పార్కులు, ప్లాట్లు, ప్రభుత్వ స్థలాలు కనిపిస్తే అక్కడ భూములను అమ్మేస్తున్నారని ఆరోపణ
- లక్షల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కొంటున్నారని మండిపాటు

**హైదరాబాద్**

నాడు కేసీఆర్ పాలన ప్రజా సంక్షేమ కేంద్రంగా సాగితే, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పాలన భూముల వ్యాపారం కేంద్రంగా నడుస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఈరోజు ఏర్పాటు చేసిన 22ఏ బాధితుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఎక్కడ పార్కులు, ప్లాట్లు, ప్రభుత్వ స్థలాలు కనిపిస్తే అక్కడ భూములను విక్రయిస్తూ భావి తరాలకు కనీసం స్థలం కూడా లేకుండా చేస్తున్నారని హరీశ్ రావు ఆరోపించారు. సామాన్య ప్రజల ఆస్తులనేమో 22ఏ నిషేధిత జాబితాలోకి నెడుతూ, ప్రభుత్వ భూములను మాత్రం ముఖ్యమంత్రి సోదరుల చేతుల్లోకి వెళ్లేలా చేస్తున్నారని విమర్శించారు. లక్షలాది ఎకరాల అసైన్డ్ భూములను పేదల వద్ద నుంచి లాక్కొని, కమీషన్ల కోసం పారిశ్రామికవేత్తలకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. ఎప్పుడు 'హైడ్రా' వచ్చి ఇళ్లను కూలుస్తుందో, ఎప్పుడు 22ఏ పేరుతో తమ భూములను గుంజుకుంటారోనని ప్రజలు భయాందోళనలతో బతుకుతున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు కోటి ఎకరాలను, ఒక్క హైదరాబాద్‌లోనే లక్షలాది ఆస్తులను రేవంత్ ప్రభుత్వం 22ఏ జాబితాలో - మిగతా 3లో

# డిజిటల్ పేమెంట్ జర్నీలో యూపీఐ టర్నింగ్ పాయింట్

దశాబ్దం క్రితం ప్రారంభమైన యూపీఐ దేశ డిజిటల్ చెల్లింపుల ప్రయాణంలో ఓ చారిత్రక మైలురాయని ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. 2016 ఆగస్టు 25న ప్రారంభమైన యూపీఐ నేడు దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు, ఆర్థిక సమ్మిళిత సాధనకు వెన్నెముకగా నిలిచిందని మోదీ వెల్లడించారు. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ప్రారంభమై పదేళ్లు పూర్తయిన సందర్భంగా విస్తృతి, ప్రజల్లోకి చేరిన తీరు ప్రతి భారతీయుడు గర్వపడే అంశమని పేర్కొన్నారు. పదేళ్ల క్రితం యూపీఐ ప్రారంభం కావడం దేశ డిజిటల్ చెల్లింపుల ప్రయాణంలో కీలక మలుపుగా నిలిచిందని 'ఎక్స్' వేదికగా చేసిన పోస్టులో తెలిపారు. యూపీఐని ఉపయోగించడం ద్వారా తమకు ఎదురైన అనుభవాలను పంచుకోవాలని, ఇది తమ రోజువారీ జీవితాలను ఎలా మార్చిందో వివరించాలని ప్రజలను ప్రధాని కోరారు.



### పదేళ్లలో భారీ వృద్ధి

నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) అభివృద్ధి చేసిన యూపీఐ ప్రస్తుతం దేశ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో కీలక భాగంగా మారింది. ప్రారంభమైన సమయంలో పరిమిత స్థాయిలో ఉన్న ఈ సేవ, ఇప్పుడు దేశంలోని కోట్లాది మంది రోజువారీ లావాదేవీలకు ప్రధాన సాధనంగా మారింది. గత పదేళ్లలో యూపీఐ లావాదేవీల సంఖ్య, వాటి విలువ రెండింటిలోనూ భారీగా వృద్ధి నమోదైంది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, 2016-17 ఆర్థిక సంవత్సరంలో యూపీఐ ద్వారా 1.78 కోట్ల లావాదేవీలు మాత్రమే జరిగాయి. 2025-26 నాటికి ఆ సంఖ్య 24,162 కోట్లకు పైగా పెరిగింది. అంటే కేవలం పదేళ్లలో లావాదేవీల సంఖ్య దాదాపు 13 వేల రెట్లు పెరిగింది. అదే సమయంలో లావాదేవీల మొత్తం విలువ కూడా అనూహ్యంగా పెరిగింది. 2016-17లో రూ.0.07 లక్షల కోట్లుగా ఉన్న లావాదేవీల విలువ, 2025-26 నాటికి సుమారు రూ.314 లక్షల కోట్లకు చేరుకుంది. ఇది 4 వేల రెట్లకు పైగా పెరుగుదల అని చెప్పింది.

### 11 దేశాల్లో సేవలు

భారత్‌లో విజయవంతమైన యూపీఐ ఇప్పుడు అంతర్జాతీయంగానూ విస్తరిస్తోంది. ప్రస్తుతం 11 దేశాల్లో ఈ చెల్లింపు వ్యవస్థ అందుబాటులో ఉంది. గ్రీస్, మాల్దీవులు తాజాగా యూపీఐ సేవలను స్వీకరించిన దేశాలుగా నిలిచాయి. భూటాన్, నేపాల్, సింగపూర్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఫ్రాన్స్, శ్రీలంక, మారిషస్, ఖతార్ వంటి దేశాల్లోనూ యూపీఐ సేవలు అందుబాటులో ఉన్నాయి. దీంతో విదేశాల్లో ఉన్న భారతీయులు, ఆయా దేశాల్లోని వినియోగదారులు సరిహద్దులు దాటి డిజిటల్ చెల్లింపులు చేసే అవకాశం ఏర్పడింది.

### జులైలోనే రూ.29.87 లక్షల కోట్ల లావాదేవీలు


యూపీఐ వినియోగం ఎంత భారీ స్థాయికి చేరిందో తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2026 జులై నాటికి యూపీఐ నెట్‌వర్క్‌లో 741 క్రియాశీల బ్యాంకులు ఉన్నాయి. ఆ ఒక్క నెలలోనే 2365.8 కోట్ల లావాదేవీలు ప్రాసెస్ అయ్యాయి. వీటి మొత్తం విలువ రూ.29.87 లక్షల కోట్లుగా నమోదైంది. చిన్న మొత్తాల నుంచి భారీ చెల్లింపుల వరకు వివిధ అవసరాలకు యూపీఐని ప్రజలు ఉపయోగిస్తున్నారు. ప్రపంచవ్యాప్త రియల్‌టైమ్ చెల్లింపుల్లోనూ యూపీఐ తన ప్రత్యేకతను చాటుకుంది. 2024లో ప్రపంచవ్యాప్తంగా జరిగిన రియల్‌టైమ్ చెల్లింపు లావాదేవీల్లో యూపీఐ వాటా దాదాపు 49 శాతంగా ఉంది. రిటైల్ డిజిటల్ చెల్లింపుల వృద్ధిపై అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) విడుదల చేసిన నివేదికలోనూ భారత్ సాధించిన పురోగతిని ప్రముఖంగా ప్రస్తావించింది.

### కొత్త ఫీచర్లతో మరింత సులభంగా

వినియోగదారులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు యూపీఐలో కొత్త ఫీచర్లను కూడా ప్రవేశపెడుతున్నారు. 2025లో ఆన్-డివైస్ అథెంటికేషన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. దీని ద్వారా స్మార్ట్‌ఫోన్‌లోని వేలిముద్ర లేదా ఫేస్ అన్‌లాక్ వంటి సదుపాయాలను ఉపయోగించి యూపీఐ చెల్లింపులను ఆమోదించవచ్చు. అదే విధంగా ఆధార్ ఆధారిత ఫేస్ అథెంటికేషన్ ద్వారా యూపీఐ పిన్ ఏర్పాటు ప్రక్రియను మరింత సులభతరం చేశారు. ముఖ్యంగా తొలిసారి యూపీఐని ఉపయోగించే వారు, సీనియర్ సిటిజన్లు, కార్డులు సులభంగా అందుబాటులో లేని వారికి ఈ సదుపాయం ఉపయోగపడనుంది.

# ఆత్మనిర్భర్ భారత్‌కు మరింత ఊతం

రక్షణ రంగంలో స్వావలంబన సాధించే దిశగా కేంద్రం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) అభివృద్ధి చేసిన అన్ని సంప్రదాయ క్షిపణి వ్యవస్థల సాంకేతికతను భారతీయ పరిశ్రమలకు బదిలీ చేసేందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆమోదం తెలిపారు. దేశీయ సంస్థలు ఈ సాంకేతికతలను ఉపయోగించి భారత్‌లోనే క్షిపణులను తయారు చేసుకునేందుకు మార్గం సుగమమైంది. రక్షణ మంత్రిత్వ శాఖ మంగళవారం వెల్లడించిన వివరాల ప్రకారం, డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన సంప్రదాయ క్షిపణి వ్యవస్థల టెక్నాలజీని అర్హత కలిగిన భారతీయ సంస్థలకు బదిలీ చేయనున్నారు. ఇందుకోసం అవసరమైన అర్హతలు, ధ్రువీకరణలు, నియంత్రణ సంస్థల నిబంధనలను కంపెనీలు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. ఈ నిర్ణయం ద్వారా డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన క్షిపణి సాంకేతికతలు కేవలం ప్రభుత్వ రంగ సంస్థలకే పరిమితం కాకుండా, అర్హత ఉన్న దేశీయ పరిశ్రమలు కూడా వాటిని ఉత్పత్తిలోకి తీసుకురావడానికి అవకాశం లభిస్తుంది.



### ఆత్మనిర్భర్ భారత్‌కు మరింత ఊతం

రక్షణ తయారీలో దేశీయ సామర్థ్యాలను పెంచడం, విదేశీ దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో డీఆర్‌డీఓ టెక్నాలజీని భారతీయ పరిశ్రమలకు బదిలీ చేయడం కీలక అడుగుగా రక్షణ మంత్రిత్వ శాఖ అభివర్ణించింది. దేశ రక్షణ అవసరాలను దేశీయంగా తీర్చుకోవడంతో పాటు, భారతీయ సంస్థలకు అత్యాధుని రక్షణ సాంకేతికతలపై పనిచేసే అవకాశం కల్పించడం ద్వారా రక్షణ తయారీ రంగం మరింత విస్తరించనుంది. దీర్ఘకాలంలో దేశీయ రక్షణ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

### హైపర్‌సోనిక్ ఆయుధాలపైనా దృష్టి

ఇప్పటికే భారత్ స్వదేశీ హైపర్‌సోనిక్ ఆయుధాల అభివృద్ధిలో ముందడుగు వేస్తోంది. హైపర్‌సోనిక్ గ్లైడ్, క్రూయిజ్ క్షిపణి సాంకేతికతలపై డీఆర్?డీఓ పరిశోధనలు కొనసాగిస్తోంది. అత్యంత వేగంతో ప్రయాణించే ఈ తరహా ఆయుధ వ్యవస్థలు భవిష్యత్తు రక్షణ అవసరాల్లో కీలకంగా మారనున్నాయి. ఇలాంటి అధునాతన సాంకేతికతలపై దేశీయంగా పరిశోధన, అభివృద్ధి సామర్థ్యాలను పెంచుకోవడం ద్వారా రక్షణ రంగంలో భారత్ వ్యూహాత్మకంగా మరింత బలోపేతం కావాలని కేంద్రం భావిస్తోంది. ఈ నేపథ్యంలో సంప్రదాయ క్షిపణి వ్యవస్థల టెక్నాలజీని దేశీయ పరిశ్రమలకు బదిలీ చేయాలని నిర్ణయించింది. రక్షణ రంగంలో పరిశోధన, అభివృద్ధి నుంచి భారీ స్థాయి ఉత్పత్తి వరకు దేశీయ సంస్థల భాగస్వామ్యాన్ని పెంచే ప్రయత్నాల్లో ఇది మరో ముందడుగుగా నిలవనుంది.

### 12 ఏళ్లలో నాలుగు రెట్లు పెరిగిన రక్షణ ఉత్పత్తి

ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా దేశ రక్షణ తయారీ సామర్థ్యాన్ని ప్రస్తావించారు. గత 12 ఏళ్లలో దేశ రక్షణ ఉత్పత్తి నాలుగు రెట్లు పెరిగిందని పేర్కొన్నారు. దేశీయ రక్షణ పరిశ్రమ విస్తరిస్తోందని, తయారీ సామర్థ్యాలను మరింత పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. రక్షణ మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, రక్షణ ఉత్పత్తి విలువ 2024-25 ఆర్థిక సంవత్సరంలో 15.6 శాతం పెరిగింది. 2020-21లో రూ.84,643 కోట్లుగా ఉన్న రక్షణ ఉత్పత్తి విలువ 2024-25 నాటికి గణనీయంగా పెరిగింది. 2013-14తో పోలిస్తే స్వదేశీ రక్షణ ఉత్పత్తి దాదాపు నాలుగు రెట్లు పెరిగినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

### రికార్డు స్థాయిలో ఎగుమతులు

భారత్ రక్షణ ఉత్పత్తుల ఎగుమతుల్లోనూ కొత్త రికార్డులు నమోదు చేస్తోంది. 2025- 26 ఆర్థిక సంవత్సరంలో భారత్? రక్షణ ఎగుమతులు రికార్డు స్థాయిలో రూ.38.424 కోట్లకు చేరాయి. ప్రస్తుతం 80కు పైగా దేశాలకు భారత్? రక్షణ ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. 2029 నాటికి రక్షణ ఎగుమతులను రూ.50 వేల కోట్లకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్య సాధనలో దేశీయ పరిశ్రమల పాత్ర కీలకం కానుంది. ఇక భారత రక్షణ పారిశ్రామిక వ్యవస్థలో ప్రైవేటు రంగం కూడా కీలక భాగస్వామిగా మారుతోంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో దేశ మొత్తం రక్షణ ఉత్పత్తిలో ప్రైవేటు రంగం వాటా సుమారు 24 శాతంగా ఉంది. రక్షణ ప్రభుత్వం రంగం సంస్థలు, ఇతర ప్రభుత్వ రంగం సంస్థలు కలిపి దాదాపు 76 శాతం ఉత్పత్తిని అందించాయి.

# కులగణన ప్రశ్నలు తప్పుదోవ పట్టించేలా ఉన్నాయి



దేశంలో చేపడుతున్న కులగణన విధానంపై కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని మరోసారి ప్రశ్నించారు. కులగణన కోసం ప్రస్తుతం రూపొందించిన ప్రశ్నావళిని పూర్తిగా రద్దు చేసి, రాజకీయ పార్టీలు, నిపుణులు, ప్రజలతో సంప్రదింపులు జరిపిన తర్వాత కొత్త ప్రశ్నావళిని రూపొందించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. ప్రస్తుతం జరుగుతున్న విధానాన్ని తాము అంగీకరించడం లేదని స్పష్టం చేశారు. కులగణనలో ఓపెన్ ఎండెడ్ ప్రశ్నల విధానం తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు.

### ప్రధానికి మూడోసారి లేఖ

కులగణన అంశంపై ఖర్గే, రాహుల్ గాంధీ ఆగస్టు 20న హిందీలో ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఈ లేఖ వివరాలను కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ మీడియాకు వెల్లడించారు. ఈ అంశంపై కాంగ్రెస్ నాయకత్వం ప్రధానమంత్రికి లేఖ రాయడం ఇది మూడోసారి అని తెలిపారు. అయితే ఇప్పటివరకు ప్రధాని నుంచి ఎలాంటి సమాధానం రాలేదని చెప్పారు. ప్రస్తుత కులగణన ప్రక్రియలో తీసుకుంటున్న చర్యలు కేవలం 'వైట్‌వాష్' మాత్రమేనని జైరాం రమేశ్ విమర్శించారు. కులాల వాస్తవ సంఖ్య, సామాజిక-ఆర్థిక పరిస్థితిని కచ్చితంగా అంచనా వేయాలంటే సరైన విధానంలో కులాల వివరాలను నమోదు చేయాల్సిన అవసరం ఉందని ఖర్గే, రాహుల్ తమ లేఖలో పేర్కొన్నారు.

### 'ఓపెన్ ఎండెడ్' ప్రశ్నతో సమస్యలు

ప్రస్తుతం కుల వివరాలను నమోదు చేసేందుకు ప్రభుత్వం ఓపెన్ ఎండెడ్ ప్రశ్నావళి విధానాన్ని ఎంచుకుందని కాంగ్రెస్ నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. అంటే వ్యక్తి తన కులం పేరును ఏ విధంగా చెబితే అదే పేరును నమోదు చేస్తారని పేర్కొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఒకే కులానికి వేర్వేరు పేర్లు, ఉపకులాల పేర్లు, భాషాపరమైన భేదాలతో కూడిన పేర్లు ఉన్నాయని వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒకే కులానికి చెందిన వ్యక్తులు వేర్వేరు పేర్లతో నమోదు అయితే, ఒక కులం అనేక వేర్వేరు కులాలుగా విడిపోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో కులగణనలో వేలాది, లక్షలాది వేర్వేరు కులపేర్లు నమోదయ్యే ప్రమాదం ఉందని, అలా జరిగితే సేకరించిన డేటా ఉపయోగకరంగా ఉండదని పేర్కొన్నారు.

### ఓబీసీ జనాభాపై ప్రభావం

కులాల జనాభా కచ్చితంగా నమోదు కాకపోతే ఆయా వర్గాల సామాజిక, ఆర్థిక పరిస్థితిపై చేసే అంచనాలు కూడా తప్పుగా మారతాయని కాంగ్రెస్ నేతలు అన్నారు. ముఖ్యంగా వెనుకబడిన తరగతులు, అత్యంత వెనుకబడిన వర్గాలు, ఇతర అణగారిన సముదాయాలకు దీనివల్ల నష్టం కలగవచ్చని తెలిపారు. విద్య, ఉద్యోగాలు, సంక్షేమ పథకాలు, సామాజిక న్యాయ విధానాలకు సంబంధించిన నిర్ణయాలపై కూడా దీని ప్రభావం పడుతుందని ఖర్గే, రాహుల్ అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా ప్రస్తుత ప్రశ్నావళి విధానంలో దేశంలోని ఓబీసీల వాస్తవ జనాభా ఎంత అనేది స్పష్టంగా తేలే అవకాశం లేదని వారు పేర్కొన్నారు. కులగణనలో బ్యాక్‌వర్డ్ క్లాస్ అనే పదమే చేర్చలేదని వారు లేఖలో ప్రస్తావించారు.

ఈ సమస్యకు సులభమైన పరిష్కారం ఇప్పటికే ఉందని ఖర్గే, రాహుల్ సూచించారు. కులాల పేర్లతో ముందుగానే డ్రాప్‌డౌన్ జాబితా రూపొందించి, అందులో నుంచి సంబంధిత కులాన్ని ఎంపిక చేసే విధానాన్ని తీసుకురావాలని కోరారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వివరాలను నమోదు చేసే సమయంలో ఇదే తరహా విధానాన్ని అనుసరిస్తున్నారని తెలిపారు. సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులకు సంబంధించిన ప్రభుత్వ జాబితాలు, ఆంత్రోపాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా వంటి ఇప్పటికే అందుబాటులో ఉన్న జాబితాల ఆధారంగా కులాల జాబితాను రూపొందించవచ్చని సూచించారు. తెలంగాణ, బిహార్‌లో నిర్వహించిన కుల సర్వేల విధానాన్ని కేంద్రం పరిశీలించాలని ఖర్గే, రాహుల్ కోరారు. ఈ రెండు రాష్ట్రాల్లోనూ కులాల జాబితాను ఉపయోగించి వివరాలు సేకరించిన విషయాన్ని వారు ప్రస్తావించారు. తమ లేఖకు తెలంగాణ కుల సర్వే-2024, బిహార్ కుల సర్వే-2022లో ఉపయోగించిన కులాల జాబితాల ప్రతులను కూడా జత చేసినట్లు తెలిపారు.

## తొండమాన్‌పురం శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాలు ప్రారంభం

-- ఆగమశాస్త్రోక్తంగా పవిత్ర ప్రతిష్ఠ, వైదిక కార్యక్రమాలు

-- ఆలయ పవిత్రత, శ్రేయస్సు కోసం మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు



**అంకుశం న్యూస్ తిరుపతి ఆగస్టు 26** తొండమాన్‌పురం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. పవిత్రోత్సవాల సందర్భంగా ఆలయంలో భక్తి, ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి, తోమాలసేవ, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవమూర్తులను యాగశాలకు వేంచేపు చేసి ప్రత్యేక వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చతుష్టార్చన, పవిత్ర ప్రతిష్ఠ కార్యక్రమాలను అర్చకులు ఆగమశాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం 5.30 గంటల నుంచి రాత్రి 7.45 గంటల వరకు యాగశాలలో పలు ప్రత్యేక వైదిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఆలయ పవిత్రత పరిరక్షణకు పవిత్రోత్సవాలు యాత్రికులు, సిబ్బంది వల్ల తెలియక జరిగే దోషాల నివారణతోపాటు ఆలయ పవిత్రతను పరిరక్షించేందుకు ప్రతి ఏడాది మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా స్వామివారికి పవిత్రమాలలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సుధీర్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తాం

శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి(పాత శివాలయం), శ్రీ విజయేశ్వర స్వామి దేవస్థానాల ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో ఎంపీ కేశినేని చిన్ని



**అంకుశం న్యూస్ విజయవాడ ఆగస్టు 26** విజయవాడలోని ప్రసిద్ధ శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానం (పాత శివాలయం), శ్రీ విజయేశ్వర స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల/పాలకమండళ్ల ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బుద్ధా వెంకన్న, నూర్ బాషా కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్, నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరబోతు రమణ, జనసేన పార్టీ నాయకులు అమ్మిశెట్టి వాసు, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ తదితరులతో కలిసి ఎంపీ కేశినేని చిన్ని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ, విజయవాడ నగర చరిత్రలో పాత శివాలయానికి ఎంతో విశిష్టమైన ప్రాముఖ్యత ఉందన్నారు. శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి ఆలయం ఏర్పడిన అనంతరం విజయవాడ అభివృద్ధి క్రమంగా ప్రారంభమైందని ఆయన పేర్కొన్నారు. ఎంతో ప్రసిద్ధి చెందిన ఈ ఆలయానికి ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారని, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను ధర్మకర్తల మండలి సమకూర్చాలని సూచించారు. నూతన ధర్మకర్తల మండలి చైర్మన్‌తో పాటు సభ్యులందరికీ ఎంపీ కేశినేని చిన్ని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తన వంతుగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

అదేవిధంగా శ్రీ విజయేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ, ఆర్యవైశ్య సామాజిక వర్గానికి దైవభక్తితో పాటు దానధర్మాల పట్ల కూడా ఎంతో ఆసక్తి, సేవాభావం ఉందన్నారు. ఆర్యవైశ్య పెద్దలందరినీ సమన్వయం చేసుకుని, డూండి రాకేష్ వంటి నాయకులు ప్రభుత్వ సహకారంతో పాటు సమాజ సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. రాబోయే పుష్కరాల నాటికి నిధుల కోసం ఎదురుచూడకుండా ఆలయ అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగాలని ఎంపీ కేశినేని చిన్ని అన్నారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. నూతన పాలకమండలి చైర్మన్, సభ్యులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్య పెద్దలందరి సహకారం, భక్తుల భాగస్వామ్యంతో శ్రీ విజయేశ్వర స్వామి దేవస్థానం అంచెలంచెలుగా అభివృద్ధి చెంది మరింత వైభవాన్ని సంతరించుకోవాలని ఎంపీ కేశినేని చిన్ని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పాత శివాలయం ధర్మకర్తల మండలి నూతన చైర్మన్ ధనేకుల వెంకట సుబ్బారావ, ధర్మకర్తల మండలి సభ్యులు ఈది పార్వతి, కొజ్జా శేషారావు, కొట్టేటి సరిత రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు

## ఆగమోక్తంగా శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామివారి ఆలయ జీర్ణోద్ధారణ

-మొదటిపేజీ తరువాయి

అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయానికి పూర్వ వైభవం, పవిత్రత మరింతగా చేకూరాలని ప్రార్థించారు.

మహాసంప్రోక్షణ అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం పునఃప్రారంభమైంది.

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారిని దర్శించుకున్న టీటీడీ ఈవో

అంతకుముందు టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఈవోకు అర్చకులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ కోదండరామస్వామివారి ఆలయ విశిష్టత, చారిత్రక మరియు ఆధ్యాత్మిక ప్రాశస్త్యాన్ని ఈవోకు వివరించారు.

ఈ కార్యక్రమంలో జేఈవో డా. ఎ. శరత్, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి ఎ. ప్రశాంతి, ఏఈవో రవి, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ఈశ్వర్ రెడ్డి, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు

# అంగన్వాడీ హెల్పర్లకు నియామక పత్రాలు అందజేసిన మంత్రి వాసంశెట్టి సుభాష్





**మహిళా, శిశు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత**

**అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్లకు యూనిఫామ్‌ల పంపిణీ**

**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు:** అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు మెరుగైన పౌష్టికాహారం అందించడంతో పాటు నాణ్యమైన విద్య, ఆరోగ్య పరిరక్షణ సేవలు అందించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచించారు. రామచంద్రపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న 11 అంగన్వాడీ హెల్పర్ పోస్టులకు కొత్తగా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను మంత్రి వాసంశెట్టి సుభాష్ మంగళవారం తన చేతుల మీదుగా అందజేశారు. ఇందులో రామచంద్రపురం మండలానికి చెందిన 3 మంది, కె.గంగవరం మండలానికి చెందిన 8 మంది ఉన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వ్యవస్థలో పనిచేస్తున్న సిబ్బందిని ప్రోత్సహించే చర్యల్లో భాగంగా 183 మంది అంగన్వాడీ వర్కర్స్, 179 మంది అంగన్వాడీ హెల్పర్స్‌కు యూనిఫామ్‌లను మంత్రి సుభాష్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల భవిష్యత్తుకు పునాది వేస్తున్న కీలక కేంద్రాలని అన్నారు. చిన్నారులకు ప్రతిరోజూ అందించే పౌష్టికాహారం నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి ఆరోగ్యం, పరిశుభ్రత, విద్యా ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షించాలని అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే ప్రతి చిన్నారికి ఆప్యాయతతో కూడిన వాతావరణం కల్పించి, ఆటపాటలతో కూడిన విద్య ద్వారా వారి మేధో వికాసానికి తోడ్పడాలని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వం మహిళా, శిశు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు, పారిశుధ్యం, విద్యా వాతావరణం మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. అంగన్వాడీ సిబ్బంది తమ బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తించి ప్రభుత్వ లక్ష్యాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ వి. వి.వరహాలక్ష్మి, సూపర్ వైజర్స్ కె నాగమణి, కళ్యాణి, పార్వతి, అలాగే అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు దుర్గాదేవి, వర్కర్స్, హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీపార్టీ ప్రతిష్టను పెంచండి

**నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలి:**

**విజయవాడఎంపీ కేశినేని చిన్ని**



**అంకుశం న్యూస్ విజయవాడ ఆగస్టు 26** తెలుగుదేశం పార్టీ ప్రతిష్ట పెంచేందుకు నాయకులు, కార్యకర్తలు అందరూ ఐకమత్యంగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ ప్రజలకు వెళ్లాలని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ పిలుపునిచ్చారుటీడీపీ జిల్లా పార్టీ సమావేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ ఆధ్వర్యంలో నిర్వహించగా, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఎమ్మెల్సీ వర్ల రామయ్య, టీడీపీ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి బుద్ధ వెంకన్న, నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నబోయిన చిట్టిబాబు నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరబోతు రమణ,చలసాని రమణ, మాజీ కార్పొరేటర్ ముమ్మినేని ప్రసాద్, రమేష్ రెడ్డి జిల్లా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ.. ప్రతి నెల నిర్వహించే జిల్లా పార్టీ సమావేశాలు పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయడంలో ఎంతో కీలకమైనవని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు మరింత చేరువగా ఉండి వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు జిల్లా పార్టీ సమావేశాలు ఎంతో ఉపయోగపడతాయని ఎంపీ చిన్ని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పార్టీ శ్రేణులు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో, ఐక్యంగా పనిచేయాలని ఎంపీ చిన్ని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని అన్నారు. పార్టీ విజయానికి కార్యకర్తలే ప్రధాన బలమని, వారి కృషి, అంకితభావం పార్టీకి ఎప్పటికీ వెన్నెముకగా నిలుస్తాయని పేర్కొన్నారు. విజయవాడ జిల్లాలో పార్టీకి అద్భుతమైన నాయకత్వంతో పాటు సమర్థవంతమైన కార్యవర్గం ఉందని ఎంపీ కేశినేని చిన్ని అన్నారు. నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం మరింత పెంచుకుని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. పార్టీ కార్యకర్తలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, వారి సమస్యలను పరిష్కరించేందుకు అందుబాటులో ఉంటానని ఎంపీ చిన్ని స్పష్టం చేశారు.

## డాక్టర్ విజయ ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా ఖరీదున వైద్యపరిక్షలు

**విజయ వుండవల్లి సౌజన్యంతోఉచితంగా కిడ్నీ ,లివర్ పరీక్షలు**



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు:** తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి చెందిన డాక్టర్ విజయ వుండవల్లి ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం దానవాయిపేట పరిధిలో పేదలు కొరకు మెగా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు.
ఇందులో భాగంగా సుమారు 130 మందికి పైగా ఉచితంగా కిడ్నీ ,లివర్, యూరిక్ యాసిడ్ పరీక్షలు, మధుమేహం పరీక్ష, రక్తపోటుపరిక్షలు చేసి అవసరమైన చికిత్సతో పాటు అలాగే డాక్టర్ విజయ వుండవల్లి మాట్లాడుతూ..ఆరోగ్యమే మహాభాగ్యం అన్నట్టుగా చదివిన చదువుకు పేదలకు సేవ చేయాలనే ఆలోచనతో ఈ క్యాంపు నిర్వహించడం జరిగిందని ప్రతి ఒక్కరికీ ఆరోగ్యంపై అవగాహన లేక సమయానికి సరైన వైద్య పరీక్షలు చేయించుకోలేక వ్యాధి ముదిరిన తర్వాత డాక్టర్ ని దగ్గరకు వెళ్లినా ఫలితం ఉండదని అందుకే అందరికీ అందుబాటులోకి ఎంతో ఖర్చుతో కూడిన వైద్యపరీక్షలు ఉచితంగా అందించాలని ఉద్దేశంతో చేయడం ఈ క్యాంపు నిర్వహించడం జరిగిందిని అందరికీ ఉచితవైద్యపరిక్షలు నిర్వహించి అందరికీ ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో రాకేష్ , హరీశ్ , శేఖర్ , దుర్గా ప్రసాద్ , భవాని ప్రసాద్ , సుభాష్ , రాజా , వీరబాబు తదితరులు పాల్గొని వారి సహకారాలు అందించారని వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఈ నెల 28న వైసిపి ఆధ్వర్యంలో హంద్రీనీవా సుజల స్రవంతి కాలువపై రాస్తారోకో

**హెచ్ఎల్సీ,జీబీసీ,హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా సాగునీరు అందించాలి**

**లక్షల ఎకరాల ఆయకట్టు ఎండిపోయే పరిస్థితి నెలకొన్నా కూటమి ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ**



**అంకుశం న్యూస్ ఉరవకొండ ఆగస్టు 26 :** జిల్లాలో ప్రధాన నీటి వనరులైన హెచ్ఎల్సీ,జీబీసీ,హెచ్ఎన్ఎస్ఎస్ పరిధిలోని లిలక్షల ఎకరాల ఆయకట్టు ఎండిపోయే పరిస్థితి నెలకొన్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని వైఎస్సార్‌సీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం ఉరవకొండలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ..ఆగస్టు నెల ముగుస్తున్నా ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు సమావేశం నిర్వహించకపోవడం పాలకులు,అధికారుల మధ్య సమన్వయ లోపానికి నిదర్శనమన్నారు.గతంలో తుంగభద్రలో ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు అప్పటి ప్రభుత్వాలు సమర్థవంతంగా నీటి నిర్వహణ చేపట్టిన విధానాన్ని ప్రస్తుత ప్రభుత్వం అధ్యయనం చేయాలని సూచించారు.తుంగభద్ర ఎగువ పరివాహక ప్రాంతం దేశంలోనే అనుకూలమైన వర్షపాతం నమోదయ్యే ప్రాంతంగా ఉన్నప్పటికీ,ప్రస్తుతం డ్యామ్‌లో సుమారు 95 టీఎంసీల నీరు ఉన్నా పూర్తిస్థాయిలో నీటి వినియోగంపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడంతో లక్షలాది మంది రైతులు అయోమయానికి గురవుతున్నారని అన్నారు.మరోవైపు కృష్ణా నదీ జలాలను తెలంగాణ ప్రభుత్వం పాలమూరు--రంగారెడ్డి,కల్వకుర్తి,నెట్టెంపాడు,కోయిల్‌సాగర్ వంటి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా వినియోగించుకోవడంతో పాటు విద్యుత్ ఉత్పత్తి పేరుతో నాగార్జునసాగర్ వైపు నీటిని తరలించే ప్రయత్నాలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు.కరువు ప్రాంతమైన రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులను ఎండబెట్టే విధంగా వ్యవహరిస్తూ లిరైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి హెచ్ఎల్సీ,జీబీసీ,హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా లికనీసం తక్కువ కాలపరిమితిలో పూర్తయ్యే అరితడి పంటలకైనా సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఈ నెల 28వ తేదీన ఉరవకొండ సమీపంలోని హెచ్ఎన్ఎస్ఎస్ కాలువపై రాస్తారోకా నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ రాస్తారోకోలో రైతులు,ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నాయకులు రాకెట్ల ముత్తులూరి అశోక్ కుమార్,పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి కరణం భీమరెడ్డి,జిల్లా కార్యదర్శి భరత్ రెడ్డి,విడపనకల్ వైసీపీ మండల అధ్యక్షుడు కురుబ రమేష్,యోగేంద్రరెడ్డి,ఎర్రస్వామిరెడ్డి,వైఎస్ఆర్సిపి బీసీ విభాగం ఉపాధ్యక్షుడు గిరిబాబు,వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు సుంకన్న,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలకు వెన్నుదన్నుగా టీడీపీ -ఎమ్మెల్యే పరిటాల సునీత



**రాప్తాడు అంకుశం న్యూస్ ఆగస్టు 26** రాష్ట్రంలోని అన్నదాతలకు టిడిపి ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మండలంలోని మారూరు గ్రామంలో మరూరు ప్రాథమిక సహకార సొసైటీ బ్యాంక్ ఆధ్వర్యంలో బుధవారం రైతులకు సబ్సిడీ ధరలతో ఎరువుల పంపిణీనీని ధర్మవరపు టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, రాప్తాడు మండల టిడిపి ఇన్చార్జి ధర్మవరపు మురళితో కలసి రైతులకు సబ్సిడీ ఎరువులను అందజేసి పంపిణీని అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మరూరు సొసైటీ అధ్యక్షులు గోనుగుంట్ల గోపాల్, వడ్లమూడి కేశవ, డీలర్లు నారాయణ స్వామి, నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ కదిరప్ప, గ్రామ నాయకులు వెంకటేషులు, టి.సూరి, ఉమాపతి, వెంకటరాముడు, పూజారి మహేష్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా బిజెపి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న జాతీయ ఉపాధ్యక్షురాలు పురందేశ్వరి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 26:** తూర్పుగోదావరి జిల్లా బిజెపి కార్యాలయం రాజమహేంద్రవరంలో జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర అధ్యక్షతన తూర్పుగోదావరి జిల్లా బిజెపి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు.ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మూడో రోజు ఆసుపత్రి వద్ద కాంట్రాక్ట్ ఉద్యోగులనిరసన



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 26:** ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు తూర్పుగోదావరి జిల్లా అనపర్తి ఏరియా ఆసుపత్రిలో కాంట్రాక్ట్ ఉద్యోగులు నిరసన చేపట్టారు. వరుసగా మూడో రోజు కూడా ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సర్వీసులో ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ తక్షణమే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులను క్రమబద్ధీకరించేంతవరకు 100% గ్రాస్ శాలరీ చెల్లించాలని స్పష్టం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని వారు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో కౌన్సిలర్ చైతన్యరాజు, ఎలక్ట్రీషియన్ నౌషద్, ల్యాబ్ టెక్నీషియన్ క్రాంతి, ఫార్మసిస్ట్ మీనలతో పాటు నర్సింగ్ ఆఫీసర్లు రామలక్ష్మి, అమ్మాజీ, పద్మావతి, కీర్తి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు



**అంకుశం న్యూస్ మడకశిర ఆగస్టు. 26** స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వైసీ గోవర్ధన్ రెడ్డి తమ్ముడు వైసి యోగానంద రెడ్డి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కోఆర్డినేటర్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు హలకూరు కాంతరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి రామిరెడ్డి పంచాయతీరాజ్ రాష్ట్ర కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి పంచాయతీ రాజ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జయరాం యాదవ్ మండల కన్వీనర్లు శ్రీరాములు, డి ఎల్ ఎంజారే గౌడ్ టౌన్ కన్వీనర్ ఓం కుమార్, మండల డాక్టర్స్ వింగ్ అధ్యక్షులు వైసి వెంకట రంగారెడ్డి పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు నరేష్ రెడ్డి, మున్సిపల్ వింగ్ అధ్యక్షులు హరి, పట్టణ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణారెడ్డి, నాగభూషణ్ రెడ్డి, పంచాయతీ అధ్యక్షులు వైసి బాలకృష్ణారెడ్డి , శ్రీనివాస్ రెడ్డి, మదన్ రెడ్డి ,మణికంఠ ఇతర ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది

## నేతన్న సేవలో పథకం డబ్బులు రానివారికి తక్షణమే ఇవ్వాలి

**ధర్మవరం కాంగ్రెస్ డిమాండ్**



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 26** కాంగ్రెస్ పార్టీ ×చీఖజ సత్యసాయి జిల్లా అధ్యక్షులు తుంపర్తి పరమేష్ ఆధ్వర్యంలో ధర్మవరం కాంగ్రెస్ పార్టీ లో చేరికలు ×చీఖజ కమిటీ ఏర్పాటు... ఈసందర్బంగా వారు మాట్లాడుతు చెనతలకు రావలసిన నేతన్న నేస్తం డబ్బులు ఇంతవరకు అకౌంట్ లో జమకాకపోవడం సిగ్గుచేటు అని చేనేతలకు న్యాయం చేస్తానని మొండి చెయ్యా చూపిస్తున్న కూటమి ప్రభుత్వం అని ఆరోపించారు అలాగే ధర్మవరం పట్టణం లో ఎలక్ట్రీషియన్ మరియు ప్లంబర్స్ వారికి సంబందించిన ం౩ 650-2నందు అక్రమాలు జరగకుండా తక్షణమే అక్రమ కట్టడాలు ఆపాలని అసలైన అర్హులకి న్యాయం చేయాలనీ అలాగే చేనేతకార్మికుల ఖాతాలోకి డబ్బులు జమ చేయాలనీ లేనియడల బాధితుల పక్షాన కాంగ్రెస్ పార్టీ ×చీఖజ అండగా పోరాటం చేస్తామని హెచ్చరించడం జరిగింది..ఈసందర్భంగా ×చీఖజ కమిటీ లో చేరిన నాయకులు గోవిందరాజులు, తాజుద్దీన్, సురేంద్ర, గొర్ల విజయ్, శ్రీనివాస్, లింగమయ్య రాజు తదితరులు

## నూతన గృహ ప్రవేశానికి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి హాజరు



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 26** ధర్మవరం లోని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు శెట్టిపి జయచంద్రా రెడ్డి సోదరుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమం నకు బుధవారం ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి హాజరై నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేసారు. ఆయన వెంట వైసిపీ నాయకులు మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు ఉపాధ్యాయ మిత్రులు మహిళా టీచర్స్ పాల్గొని గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు

# చంద్రన్న పాలనలో సంక్షేమ రాజ్యం





**విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం..**

**విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని.**

**అంకుశం న్యూస్ విజయవాడ ఆగస్టు 26** గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో సంక్షేమ రాజ్యం కొనసాగుతున్నదని అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని విజయవాడ ఎంపీ కేసినేని శివనాథ్ అన్నారువిజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో స్థానిక తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ బుద్ధ వెంకన్నతో కలిసి విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో పాల్గొన్నారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను ప్రతి ఇంటికీ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతులను చేయడమే 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. గత పాలనకు, ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనకు ఉన్న తేడాను ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజల దృష్టికి తీసుకెళ్తున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రతి ఇంటికీ వెళ్లి కరపత్రాలను అందజేస్తున్నామని ఎంపీ తెలిపారు. ప్రజల సమస్యలను కూడా నేరుగా తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ కేడర్లను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కూటమి నేతలు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేస్తున్నారని కేశినేని చిన్ని తెలిపారు. కూటమి ఐక్యతే తమ బలమని, ప్రజల కోసం సమష్టిగా పనిచేసి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తోందని ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. ప్రజలు కూటమి ప్రభుత్వ పాలనపై సానుకూలంగా స్పందిస్తున్నారని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల మద్దతు ఉందని పేర్కొన్నారు విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో కూడా కూటమి నేతలు, కార్యకర్తల సమన్వయంతో కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహించి ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల సమాచారాన్ని చేరవేస్తామని ఎంపీ కేశినేని చిన్ని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ టిడిపి ఇన్చార్జ్ బుద్ధా వెంకన్న, నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, సోలంకి రాజు కొట్టేటి హనుమంతరావు, రేగళ్ల లక్ష్మణరావు, డివిజన్ ప్రెసిడెంట్ మురళి, పిళ్ళా సుదర్శన్, సురభి బాలు తదితరులు పాల్గొన్నారు

# పోలీసు కుటుంబాల సంక్షేమమే లక్ష్యం

**నంద్యాలలో సెంట్రల్ పోలీస్ క్యాంటీన్ ను ప్రారంభించిన నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**






**అంకుశం న్యూస్ నంద్యాల్ ఆగస్టు 26** నంద్యాల జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, అన్నారు నంద్యాల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ కేంద్రంలోని పోలీస్ క్వార్టర్స్ ప్రాంగణంలో సెంట్రల్ పోలీస్ క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగింది.పోలీసు సిబ్బంది నిరంతరం విధి నిర్వహణలో నిమగ్నమై ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు సేవలందిస్తున్నారు. వారి కుటుంబాలకు అవసరమైన నిత్యావసరాలు, ఇతర వస్తువులు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడంలో భాగంగా ఈ సెంట్రల్ పోలీస్ క్యాంటీన్‌ను ఏర్పాటు చేశారు. ఈ సెంట్రల్ పోలీస్ క్యాంటీన్ ప్రారంభించిన అనంతరం జిల్లా ఎస్పీ గారు మీడియాతో మాట్లాడుతూ....ఆంధ్రప్రదేశ్‌లోని పాత జిల్లాలన్నింటిలోనూ ఇప్పటికే ఈ సెంట్రల్ పోలీస్ క్యాంటీన్లు విజయవంతంగా సేవలు అందిస్తున్నాయి.నూతన జిల్లాల రూపకల్పన తర్వాత, కొత్త జిల్లాల్లోనూ ఈ క్యాంటీన్ సేవలను విస్తరించడంలో భాగంగా నంద్యాలలో దీనిని అందుబాటులోకి తెచ్చారు. పోలీస్ శాఖలోని సిబ్బంది నుండి ఉన్నతాధికారుల వరకు ఏ ర్యాంక్ వారైనా ఈ క్యాంటీన్ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు.మార్కెట్ ధరల కంటే చాలా తక్కువకే, ప్రత్యేక రీటైల్ క్యాంటీన్ రేట్లకే నాణ్యమైన వస్తువులను సిబ్బంది కొనుగోలు చేయవచ్చు.ఏదైనా నిర్దిష్టమైన వస్తువు స్టాక్‌లో లేకపోతే, ముందస్తు రిక్వెస్ట్ ఆధారంగా ప్రత్యేకంగా తెప్పించే వెసులుబాటును కూడా కల్పించారు. ఈ క్యాంటీన్‌లో పోలీసు కుటుంబాలకు అవసరమైన వివిధ రకాల నిత్యావసర వస్తువులు, గృహోపకరణాలు, వ్యక్తిగత వినియోగ వస్తువులు ఫ్రిడ్జ్, ఏసీ, కూలర్లు, ఫ్యాన్లు, టీవీల వంటి పెద్ద ఎలక్ట్రానిక్స్ తదితరాలను వస్తువులను అందుబాటులో ఉంచడం జరిగింది. పోలీసు సిబ్బంది బయటకు వెళ్లి వస్తువులు కొనుగోలు చేయాల్సిన అవసరం లేకుండా, వారి నివాస ప్రాంతానికి సమీపంలోనే అవసరమైన వస్తువులు లభించే విధంగా ఈ సెంట్రల్ పోలీస్ క్యాంటీన్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఆల్ ఇండియా సెంట్రల్ పోలీస్ క్యాంటీన్ ప్రామాణిక రేట్ల ప్రకారమే ఇక్కడ కూడా అమ్మకాలు జరుగుతాయని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నా.ఖాదర్ భాషా అడిషనల్ ఎస్పీ చిన్నికృష్ణ , స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి ,ూ= డీఎస్పీ శ్రీనివాసరావు , పోలీస్ వెల్ఫేర్ =× విజయ నరసింహ గారు ,జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ స్వామి నాయక్ గారు,ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పోలీస్ అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ జాతీయ సెల్స్ సహ సమన్వయకర్తగా ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

**ఢిల్లీలోని బీజేపీ జాతీయ కార్యాలయంలో కార్యక్రమం పాల్గొన్న భాను ప్రకాశ్ రెడ్డి**



**అంకుశం న్యూస్ కదిరి ఆగస్టు 26** భారతీయ జనతా పార్టీ జాతీయ అన్ని సెల్స్ విభాగాల కోఆర్డినేటర్, నియమించిన సత్యసాయి జిల్లా కు చెందిన విష్ణువర్ధన్ రెడ్డి ఢిల్లీలో పదవీ బాధ్యతలు తీసుకున్నారు గతంలో మధ్యప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడిగా పనిచేసిన విష్ణుదత్ శర్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు, మాజీ పార్లమెంట్ సభ్యులు +ూ గారు, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు, బీజేపీ సీనియర్ నేత భాను ప్రకాష్ రెడ్డి , ఇతర పార్టీ ప్రముఖులు, పార్టీ కేంద్ర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్. విష్ణువర్ధన్ రెడ్డిమాట్లాడుతూ, పార్టీ విభాగాల పనిని విస్తృతం చేయడంతో పాటు, భవిష్యత్ పార్టీ కార్యక్రమాల కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనలో పూర్తిస్థాయిలో సమన్వయం చేసుకుంటూ, పార్టీ అప్పగించిన కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ బలోపేతానికి అన్ని సెల్ విభాగాలను సమర్థవంతంగా వినియోగించుకుని, ప్రధాని నరేంద్ర మోదీ గారి 25 ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా చేపట్టే కార్యక్రమాల్లో ఈ విభాగాలను కీలక భాగస్వాములుగా చేస్తామని తెలిపారు. అన్ని రాష్ట్రాల్లోని పార్టీ కీలక సెల్ విభాగాలను పార్టీ కార్యక్రమాల్లో మరింత చురుకైన భాగస్వాములుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని మీడియాకు వెల్లడించారు.

## కారణజన్ముడు మహ్మద్ ప్రవక్త

**నగరంలోని పలు దర్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు, కేశ దర్శనం**



**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 26** మానవళి శ్రేయస్సు కోసం కృషి చేసిన కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఆయన నగరంలోని పలు దర్గాలను సందర్శించారు. ముందుగా పాతూరులోని బంగారువీధిలో ఉన్న శ్రీ సయ్యదా మాసుమా బీబీ సాహెబా, సారాన్ బీబీ సాహెబా దర్గాకు వెళ్లారు. అక్కడ ముస్లిం సోదరులు ఎమ్మెల్యే దగ్గుపాటికి ఘన స్వాగతం పలికారు. దర్గాలో ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆసార్ స్ట్రీట్ లోని ఆసార్ దర్గాను దర్శించుకున్నారు. అక్కడ జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని.. మహమ్మద్ ప్రవక్త పవిత్ర కేసాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నగరంలోని ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మిలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు తెలియజేశారు. మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని మిలాద్ ఉన్ నబీగా జరుపుకుంటారని.. ప్రవక్త బోధించిన శాంతి, సోదరభావం, మానవత్వం, పరస్పర సహకారం వంటి విలువలను గుర్తు చేశారు. ప్రవక్త బోధనలను పాటిస్తూ శాంతి, సోదరభావంతో జీవించాలని సూచించారు. శాంతియుత సమాజం కోసం మహ్మద్ ప్రవక్త కృషి చేశారని.. ఆయన సూచించిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, నగర ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, కార్పొరేటర్ బాబా, టిడిపి మైనార్టీ నాయకులు అడ్వకేట్ ఇషాక్, నియాజ్ అహ్మద్, ఇస్మాయిల్, మున్వర్, షౌకత్, నదీమ్, దాదా పీర్, ముస్తాక్, ఇమ్రాన్, అస్లాం, దాదు, ఖాజాపీర్, జాకీర్, ఇక్బాల్, సికిందర్, నూర్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమ జిల్లాకు చెందిన ఏడుగురు మత్స్యకారులు పశ్చిమ బెంగాల్ లో సురక్షితంగాఉన్నారు-జిల్లా కలెక్టర్ మహేష్

**పశ్చిమ బెంగాల్ తీరంలో ఏడుగురు మత్స్యకారులు సురక్షితం**

**మత్స్యకారుల కుటుంబాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు: జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్**



ఈ నెల 3వ తేదీన ఓడలరేవు నుంచి సముద్ర వేటకు వెళ్లిన ఏడుగురు మత్స్యకారులు ప్రయాణిస్తున్న బోటులో సాంకేతిక సమస్య తలెత్తడంతో పశ్చిమ బెంగాల్ తీరానికి చేరుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. కోనసీమ జిల్లాకు చెందిన ఏడుగురు మత్స్యకారులు పశ్చిమ బెంగాల్ తీరంలో సురక్షితంగా ఉన్నట్లు నిర్ధారణ అయిందని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. మత్స్యకారుల క్షేమ సమాచారం తెలియడంతో వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. మత్స్యకారుల ఆచూకీ కోసం జిల్లా యంత్రాంగం, మత్స్యశాఖ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టగా, వారు అక్కడ క్షేమంగా ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు. బోటు యజమాని సోదరుడు భవానీ ప్రసాద్‌తో అధికారులు మాట్లాడి మత్స్యకారుల వివరాలను నిర్ధారించినట్లు తెలిపారు. మత్స్యకారుల ఆచూకీ కోసం ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం చేపట్టిన సమన్వయ చర్యలతో వారి క్షేమ సమాచారాన్ని తెలుసుకోగలిగామని కలెక్టర్ పేర్కొన్నారు. మత్స్యకారులను పశ్చిమ బెంగాల్ నుంచి స్వస్థలానికి సురక్షితంగా తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం సంబంధిత అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తున్నామని మత్స్యకారుల భద్రత, సంక్షేమానికి జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని డా. ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. మత్స్యకారులు స్వస్థలానికి చేరుకునే వరకు అవసరమైన అన్ని చర్యలను పర్యవేక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## మిలాద్ ఉన్ నబి శాంతి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**అంకుశం న్యూస్,కదిరి,ఆగస్టు:26:** సర్వ మానవాళి శ్రేయస్సు,శాంతి,సోదరభావం కోసం మహమ్మద్ ప్రవక్త అందించిన సందేశాలను స్మరించుకుంటూ మిలాద్ ఉన్ నబి పర్వదినాన్ని కదిరి పట్టణంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన మిలాద్ ఉన్ నబి జూలూస్ (శాంతి ర్యాలీ)లో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ముస్లిం సోదరులతో కలిసి పాల్గొన్నారు.ర్యాలీలో పాల్గొన్న ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు తెలియజేశారు.మహమ్మద్ ప్రవక్త బోధించిన శాంతి,ప్రేమ,సోదరభావం,మానవత్వం వంటి విలువలు సమాజానికి ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు.కదిరి నియోజకవర్గ ప్రజలందరూ పరస్పర సోదరభావంతో,ఐక్యతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## కార్యకర్త కుటుంబానికి కష్టం వస్తే తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది ఎమ్మెల్యే కందికుంట




**అంకుశం న్యూస్,కదిరి,ఆగస్టు:26 :** కేవలం రూ.100 సభ్యత్వ రుసుముతో రూ.5 లక్షల ప్రమాద బీమా కల్పిస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ.ఇటీవల రోడ్డు ప్రమాదంలో తలుపుల మండలం, ఉడుములకుర్తి పంచాయతీ,బండమీదపల్లికి చెందిన టీడీపీ కార్యకర్త భరత్ నరసింహ మేడ మృతి చెందారు.టీడీపీ సభ్యత్వం కలిగి ఉండటంతో ఆయన కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద బీమా మంజూరైంది.ఈ సందర్భంగా భరత్ నరసింహ మేడ తండ్రి మేడ ఓబయ్య ప్రసాద్ కి ప్రమాద బీమా పత్రాన్ని అందజేసిన కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ కుటుంబం కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి,మంత్రి నారా లోకేష్ కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ గారు మాట్లాడుతూ: "దేశంలో ఏ నాయకుడు ఆలోచించని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం నారా లోకేష్ గారు ఆలోచించారు. కేవలం రూ.100 చెల్లిస్తే రూ.5 లక్షల ప్రమాద బీమా వచ్చేలా చేశారు. ఇది కార్యకర్తలపై నారా లోకేష్ గారికి ఉన్న ప్రేమకు నిదర్శనం. ఇలాంటి నాయకత్వంలో పనిచేస్తున్నందుకు గర్వంగా ఉంది.

## "మన ఊరు - మన జెండా" కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 26:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన "మన ఊరు – మన జెండా" కార్యక్రమంలో భాగంగా రాజమహేంద్రవరం క్వారీ మార్కెట్ సెంటర్ లోనూతనంగా నిర్మించిన భారతీయ జనతా పార్టీ జెండా స్తూపం వద్ద జెండా ఆవిష్కరణ చేసిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి,అనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఇంకా ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.